



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్



వేగంగా.. ధాన్యం కొనుగోళ్లు!

కామారెడ్డి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు దండిగా ధాన్యం తరలి వస్తోంది. అకాల వర్షాలు కురుస్తుండడంతో రైతన్నలు వరి కోతలను ముమ్మరం చేశారు. దీంతో కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. కేవలం రెండు రోజుల వ్యవధిలోనే 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారంటే రైతులు వరి రాసులను కేంద్రాలకు ఎంత మేర తరలిస్తున్నారో తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 1.81లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 446 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అయితే గత ఏడాది ఇదే సమయంలో పోలిస్తే ఈసారి 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అదనంగా కొనుగోలు చేశారు. అదేవిధంగా రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లింపులు సైతం వెనువెంటే చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.234 కోట్ల ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేశారు.

446 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జిల్లాలో యాసంగి సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్ల కోసం జిల్లా వ్యాప్తంగా 446 కొనుగోలు కేంద్రాలను అధికారులు ప్రారంభించారు. ఈ కేంద్రాలకు రైతులు పెద్ద మొత్తంలో ధాన్యాన్ని తరలిస్తున్నారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మహిళా సంఘాలు, ప్రాథమిక సహకార సంఘాలు, మార్కెటింగ్ శాఖల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను గ్రామ గ్రామానా ఏర్పాటు చేశారు. ధాన్యం సేకరణకు జిల్లాకు గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే కొనుగోలు చేసేందుకు స్థానికంగా అవసరమైన సామగ్రి అయిన ప్యాడీ క్లీనర్‌లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ క్యాంటాలు, గన్నీ సంచులను అందుబాటులో ఉంచారు.

ఊపందుకున్న ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలో ఇప్పుడిప్పుడే వరి ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిపోయి పంట పచ్చిగా ఉన్నప్పటికీ కోత యంత్రాలతో వరిని కోస్తూ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని రైతులు తరలిస్తున్నారు. గత వారం రోజుల వ్యవధిలోనే భారీ మొత్తంలో వరి ధాన్యం కేంద్రాలకు రైతులు తరలిస్తున్నారు. ఈ రెండు రోజుల వ్యవధిలోనే జిల్లా వ్యాప్తంగా 22 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారంటే కేంద్రాలకు వరి రాశులు ఎంత మేర వస్తున్నాయో అర్థమవుతోంది. జిల్లా వ్యాప్తంగా ప్రారంభించిన 446 కొనుగోలు కేంద్రాల నుంచి 1,81,776 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. 22,785 మంది రైతుల నుంచి రూ.340 కోట్ల విలువ చేసే వరి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు పలువురు రైతుల ఖాతాలో రూ. 234 కోట్ల ధాన్యం డబ్బులను జమ చేశారు. ప్రతిరోజూ 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.

- ప్రతి రోజూ 10 వేల టన్నులకుపైగా కొనుగోళ్లు చేస్తున్న అధికారులు
- జిల్లాలో ఇప్పటి వరకు 1.81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- 446 కొనుగోలు కేంద్రాల ప్రారంభం
- గత ఏడాదితో పోలిస్తే 60 వేల టన్నులు అధికంగా కొనుగోళ్లు
- రూ.234 కోట్ల చెల్లింపులు
- సన్నాలకు బోనస్ కింద రూ.25.89 కోట్లు చెల్లింపు

సన్నాలకు రూ.25 కోట్ల బోనస్ చెల్లింపు

కాంగ్రెస్ ప్రభుత్వం గత వానా కాలం సీజన్ నుంచి సన్న ధాన్యాన్ని కొనుగోలు చేపడుతూ రైతులకు బోనస్ చెల్లిస్తోంది. ఇందులో భాగంగా ఈ యాసంగి సీజన్‌లో దొడ్డు రకం, సన్న రకం ధాన్యం కొనుగోళ్లకు వేర్వేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సీజన్‌లో సుమారు 1లక్ష 80వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. అయితే ఇప్పటి వరకు 1,22,422 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యాన్ని, 59,354 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. సుమారు 5,317 మంది రైతుల వద్ద కొనుగోలు చేసిన సన్న రకం వడ్లకు రూ.25.90 కోట్ల బోనస్‌ను ప్రభుత్వం చెల్లించింది.

రోడ్లపై ధాన్యంతో ప్రమాదాలు

రైతులు ఎక్కువగా ధాన్యాన్ని ఆయా గ్రామాల్లో రోడ్లపై ఆర బెట్టడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోవడంతో పాటు ధాన్యం కుప్పలతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డుపై ధాన్యాన్ని ఆర బెట్టవద్దని పోలీసులు ఎన్నిసార్లు రైతులకు అవగాహన కల్పించినా కొందరు రైతుల తీరు మారడం లేదు. రోడ్డుకు సగం వరకు ధాన్యాన్ని ఆర బోయడంతో జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలు జరిగిన సంఘటనలు చాలానే ఉన్నాయి. రైతులు సహకరించి ఇకముందైనా ధాన్యాన్ని కల్లాల్లో, ఖాళీ ప్రదేశాల్లో, కొనుగోలు కేంద్రాల వద్ద ఆర బెట్టుకోవాలని పోలీసు అధికారులు కోరుతున్నారు.

ఆధార్ తరహాలో
రైతులకు భూదార్ కార్డులు

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

రాజంపేట, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): ఆధార్ తరహాలో రైతులకు భూదార్ కార్డులు జారీ చేస్తామని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. బుధవారం రాజంపేట రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంపై ప్రజలకు, రైతులకు అవగాహన సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సెక్షన్ 4 ప్రకారం హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉండి రికార్డుల్లో లేనివారు హక్కుల రికార్డుల్లో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెక్షన్ 5 ప్రకారం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసుకోవచ్చని తెలిపారు. సెక్షన్ 6 ప్రకారం సాదా బైనామా దరఖాస్తులు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణి స్థానంలో భూ భారతి భూమి హక్కు చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేయడానికి ముందు భూముల సర్వే పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని తెలిపారు. 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామా ద్వారా కొనుగోలు చేసి క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీవోలు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుంచి ప్రస్తుత రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికేట్ జారీ చేస్తారని తెలిపారు. రికార్డులలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ చేయడం జరుగుతుందని తెలిపారు. పాసు పుస్తకాల్లో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యూటేషన్లపై లేదా జారీ చేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవోకు అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. ఆర్డీవో ఇచ్చిన తీర్పుపై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్‌కు అప్పీల్ చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పుపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ చట్టంలో ఏమైన అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీణ, తహసీల్దార్ సతీష్‌రెడ్డి, ప్రత్యేకాధికారి అపర్ణ, ఎంపీడీవో రఘురాం, నాయబ్ తహసీల్దార్ సంతోషి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులో వచ్చిన
ప్రతీ భూ సమస్యను పరిష్కరించాలి

- సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్



లింగంపేట వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

లింగంపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతీ భూ సమస్యను పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. ఆయన బుధవారం భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులపై రాష్ట్రంలోని పైలెట్ మండలాల కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో లింగంపేట తహసీల్ కార్యాలయంలో కలెక్టర్ పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యలపై దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. సాదా బైనామాల దరఖాస్తులకు పరిష్కారానికి సంబంధించి ప్రభుత్వ మార్గ దర్శకాలు పాటించి పూర్తి చేయాలని ఆయన సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మాట్లాడుతూ లింగంపేట మండలంలో 3,700 దరఖాస్తులు వచ్చాయని భూ భారతి చట్టం ప్రకారం పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీవో ప్రభాకర్, ప్రత్యేక అధికారి రాజేందర్, తహసీల్దార్ సురేష్, భూ కొలతల సహాయ సంచాలకులు శ్రీనివాస్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.



మద్నూర్‌లో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలను ఆవిష్కరిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యేలు

మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

మద్నూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మద్నూరు మండల కేంద్రంలో మహనీయులైన ఛత్రపతి శివాజీ మహరాజ్ మరియు బసవేశ్వర విగ్రహాలను జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతరావు బుధవారం సాయంత్రం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మాజీ ఎంపీ బీబీ పాటిల్ జుక్కల్ మాజీ ఎమ్మెల్యేలు గంగారాం, హనుమంత్ షిండే, కుమారి అరుణతారలు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక గురువులైన బిచ్కుంద సోమయ్యప్ప స్వామి, కౌలాస్ చంద్రశేఖర్ స్వామీలు కార్యక్రమానికి హాజరయ్యారు. గత ఏడాది నుంచి నిర్మాణం ప్రారంభం కాగా అక్షయ తృతీయ అందు పురస్కరించుకొని విగ్రహాలను ఆవిష్కరించినట్లు వక్తలు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గం నాయకులతో పాటు సరిహద్దులోని కర్ణాటక మహారాష్ట్ర నుంచి అధిక సంఖ్యలో హాజరయ్యారు.



మాచారెడ్డిలో రాస్తారోకో చేస్తున్న రైతులు

ధాన్యం కొనుగోలు చేయాలని
మాచారెడ్డిలో రైతుల రాస్తారోకో

మాచారెడ్డి, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి ముందు గల శివాజీ బొమ్మ వద్ద వరి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు రాస్తారోకో నిర్వహించారు. దాదాపు 20 రోజులైనా వరి ధాన్యంను కాంటా చేయడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మాచారెడ్డి సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా ఇప్పటి వరకు కాంటా చేయడం లేదని ఆరోపించారు. దాదాపు గంటన్నర పాటు రోడ్డుపై బైఠాయించడంతో వాహనాలు భారీగా ఆగిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ శ్వేత రైతుల వద్దకు వచ్చి కూలీలు దొరకకపోవడంతో కాంటా చేయడంలో జాప్యం జరుగుతుందని వెంటనే కూలీలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫలితాలు అధ్వానం



- లెక్చరర్లు లేక కుంటుపడ్డ విద్యా బోధన
- నాగిరెడ్డిపేట కళాశాలలో నిల్ రిజల్ట్
- ఇంటర్ ఫస్టియర్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఎనిమిది కళాశాలలు
- 2025-26 విద్యా సంవత్సరంలోనైనా మెరుగైన ఫలితాలు సాధించేనా?

7

పదిలో 20వ స్థానం

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కామారెడ్డి జిల్లా 20వ స్థానంలో నిలిచింది. గత సంవత్సరం జిల్లాకు 10వ ర్యాంక్ రాగా ప్రస్తుతం 20వ ర్యాంక్ సాధించింది. ఈ పదో తరగతి ఫలితాల్లో బాలికల హవానే కొనసాగింది. జిల్లా వ్యాప్తంగా 12,542 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఇందులో 11,871 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలికలు 6,414 మందికి గాను 6,155 మంది (95.96 శాతంతో) ఉత్తీర్ణత సాధించారు. 6,128 మంది బాలురకు గాను 5,716 మంది (93.28 శాతం) ఉత్తీర్ణత సాధించారు. జిల్లా వ్యాప్తంగా 146 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. మండలాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి దోమకొండ మండలం మొదటి స్థానంలో నిలువగా 59.48 శాతంతో జుక్కల్ మండలం చివరి స్థానంలో నిలిచింది. కాగా జిల్లా టాపర్‌గా జిల్లా కేంద్రంలోని ఎస్పీఆర్ పాఠశాల విద్యార్థి అనిశ్చిత నిలిచింది. ఆ తర్వాత రెండు స్థానాలు సైతం అదే పాఠశాలకు చెందిన గాయత్రి, శ్రేణితలు దక్కించుకున్నారు. గతంలో మాదిరిగా గ్రేడింగ్ విధానంతో పాటు మార్కులను సైతం ప్రభుత్వం తీసుకు వచ్చింది. దీంతో విద్యార్థులకు ఎంతమేర స్కోర్ చేశారనేది తెలిసిపోయింది.



నిమ్మ అనిశ్చిత
596/600



కొండ గాయత్రి
590/600



శ్రేణిత
590/600



తబుసం
581/600



తబుసం భవిక
581/600



వినూత్న
587/600

- పదో తరగతి ఫలితాల్లో జిల్లాలో 94.65 ఉత్తీర్ణత శాతం
- 12,542 మంది విద్యార్థులకు.. ఉత్తీర్ణులైన విద్యార్థులు 11,871
- జిల్లా టాపర్‌గా నిలిచిన ఎస్పీఆర్ పాఠశాల విద్యార్థి అనిశ్చిత
- జిల్లాలో బాలికలదేపై చేయి
- 6,414 మంది బాలికలకు గాను.. 6,155 మంది ఉత్తీర్ణత
- 6,128 మంది బాలురకు గాను.. 5,716 మంది ఉత్తీర్ణత
- 100 శాతం ఉత్తీర్ణతతో దోమకొండ మొదటి స్థానంలో
- 59.48 శాతంతో చివరి స్థానంలో నిలిచిన జుక్కల్ మండలం

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రైవేట్ పాఠశాల విద్యార్థులతో పోటీగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 5 గురు అత్యధిక మార్కులు సాధించారు. ఎయిడెడ్ పాఠశాలలో 17 మంది విద్యార్థులకు గాను 16 మంది, బీసీ వెల్ఫేర్ పాఠశాలలో 450 మంది కి గాను 450 మంది, ప్రభుత్వ పాఠశాలలో 368 మంది విద్యార్థులకు గాను 315 మంది, కేజీబీవీలో 783 మందికి గాను 754 మంది, మోడల్ పాఠశాలలో 546 మందికి గాను 533 మంది, రెసిడెన్షియల్ పాఠశాలలో 67 మందికి గాను 67 మంది, మైనార్టీ రెసిడెన్షియల్‌లో 237 మందికి 225, ఎస్‌డబ్ల్యూఆర్ పాఠశాలలో 758 మందికి గాను 736 మంది, టీడబ్ల్యూఆర్ 304 మందికి గాను 300 మంది, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 6,526 మందికి గాను 6,007 మంది విద్యార్థులు పాసయ్యారు. లింగంపేట బీసీ వెల్ఫేర్ బాయ్స్ స్కూల్ విద్యార్థి బామని రమేష్‌కు 587, మాచారెడ్డి మండలంలో జడ్పీ పాఠశాలకు చెందిన తబుసంకు 581, సదాశివనగర్ మండలం కల్వరాల్ జడ్పీ పాఠశాలకు చెందిన భవికకు 581, లింగంపేట మండలం మైనార్టీ రెసిడెన్షియల్, బీసీ వెల్ఫేర్‌కు చెందిన మరో విద్యార్థి సైతం 581 మార్కులు సాధించారు.

ప్రైవేట్‌లో అధిక ఉత్తీర్ణత నమోదు

జిల్లాలోని ఆయా మండలాల్లో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లోని విద్యార్థులు సైతం అత్యధిక మార్కులు సాధించారు. మొత్తం 2,486 మంది పరీక్షలు రాయగా అందులో 2,468 మంది పాస్ అయ్యారు. జిల్లా వ్యాప్తంగా 146 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించగా అందులో 45 ప్రైవేట్ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. జిల్లా కేంద్రంలోని ఎస్పీఆర్ స్కూల్ విద్యార్థి నిమ్మ అనిశ్చిత 596 మార్కులతో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రిన్సిపాల్ మారుతి తెలిపారు. అదే పాఠశాలకు చెందిన జిల్లా రెండో స్థానంలో కొండ గాయత్రి, శ్రేణితలు 590లు సాధించారు. సరస్వతీ శిశు మందిర్ విద్యార్థి వినూత్న 587 మార్కులు సాధించింది. అక్షర పాఠశాలలో ప్రణయ్‌కుమార్ 577, అభిజ్ఞ 564, సిరి వాహిని 563, చక్రిక 562, సంస్కృతి 561 మార్కులు సాధించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు సైతం మంచి ఉత్తీర్ణత సాధించారు.

అర్హులకు రైతుభరోసా అందజేయాలని వినతి


తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలకేంద్రం లోని శివారులో గల సర్వే నెం386లో అర్హులైన రైతులను గుర్తించి రైతుభరోసా అందజేయాలని సాగులో ఉన్న రైతులతో కలిసి మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం తహసీల్దార్ ఎం.అంజనేయులుకు వినతిపత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాగులేని వ్యవసాయ భూములకు రైతు భరోసా నిలిపివేయడంతో సర్వే నెంబర్ 386 మొత్తానికి రైతుల భరోసా నిలిపివేశారని కాని ఈ సర్వేనెంబర్‌లో గుట్టలు, రాళ్లతోబాటు సుమారు 30 నుంచి 40 మంది రైతులకు సంబంధించిన సాగుభూములు ఉన్నాయని వాటిని గుర్తించి ప్రభుత్వం అందించే రైతుభరోసా ఇప్పించాలని ఇటీవల జిల్లా పర్యటన నిమిత్తం వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి వినతిపత్రం అందజేసినట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట రవి తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుడు నూకల బుచ్చిమల్లయ్య, రైతులున్నారు.

తెలంగాణ ఉద్యమకారుడికి అవార్డు


అవార్డు అందజేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక భూమిక పోషించినందుకు బోధన్ పట్టణానికి మారోజి సుధాకర్ చారికి శ్రీకాంతచారి మెమోరియల్ అవార్డును బుధవారం తెలంగాణ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనచారి, ఓయూ జేఏసీ నేత దరువు అంజన్న చేతుల మీదుగా అందుకున్నారు. హైదరాబాద్‌లో పెద్ద బావి మల్లారెడ్డి గార్డెన్స్‌లో బుధవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర భాష, సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నింగి, నేల మేము సైతం శ్రీకాంత చారి మెమోరియల్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు సుధాకర్‌చారిని అభినందించారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి


ధర్మారంలో ధాన్యం కుప్పలు

నవీపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): యాసంగి పంటలకు సంబంధించి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని మండలంలోని ధర్మారంకు చెందిన పలువురు రైతులు పేర్కొన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వరి కోతలు చేపట్టి సుమారు 28రోజులు గడిచిన ఇప్పటికి ధాన్యం కొనుగోళ్లను సక్రమంగా చేపట్టలేదని వారు పేర్కొన్నారు. తమ గ్రామానికి ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారని అయినప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సరిగ్గా చేపట్టకపోవడంతో రోడ్ల పక్కన ఎక్కడికక్కడ ధాన్యం రాసులు కుప్పలుగా పోసి ఉంచడం జరిగిందని అన్నారు. అకాల వర్షం తమను వెంటాడుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే ధాన్యం కొనుగోళ్లను చేపట్టాలని రైతులు పేర్కొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

ఆర్మూర్ టౌన్ ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : యువత గంజాయి, మత్తుపదార్థాలను దూరంగా ఉండాలని ప్రతీ వాహనదారుడు ఖచ్చితంగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని ప్రోబిష్నరి ఐపీఎస్ సాయికిరణ్ అన్నారు. బుధవారం పట్టణంలోని కమలానెహ్రూకాలని, టీచర్స్ కాలనీల్లో పోలీసులు చేపట్టిన కమ్యూనిటి కాంట్రాక్ట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతు అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడరాదని, రాత్రి సమయాలల్లో అనవసరంగా తిరగవద్దని అన్నారు. ఆయనవెంట ఏసీపీ వేంకటేశ్వర్ రెడ్డి, ఎస్‌హెచ్‌వోలు సత్యనారాయణ, శ్రీధర్ రెడ్డి, డివిజన్ ఎస్‌ఐలు, పోలీస్‌లు ఉన్నారు.

బసవేశ్వరుడు సేవకు ప్రతీక


బసవజయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దకొడప్‌గల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మహాత్మ బసవేశ్వరుడు సేవకు సద్భావనకు సత్యానికి ప్రతీక అని వీరశైవ లింగాయత్ ప్రతినిధులు కొనియాడారు. బసవేశ్వర జయంతిని పురస్కరించుకుని పెద్ద కొడప్‌గల్ మండల కేంద్రంలో బసవేశ్వరుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంతోష్ దేశాయ్, జిల్లా కార్యదర్శి మల్లప్ప పటేల్, మండల కాంగ్రెస్ నాయకులు మహేందర్ రెడ్డి, లింగాయత్ ప్రతినిధులు కాశీనాథ్ దేశాయ్, పాల్గొన్నారు.

బీర్కూర్ : వీరశైవ లింగాయత్ ఆధ్వర్యంలో మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలను బుధవారం బీర్కూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు తోట్ల హనుమాన్ ఆలయానికి మంగళ హారతులతో తరలివెళ్లారు. కార్యక్రమంలో లింగాయత్‌ల సంఘం నాయకులు, వీరశైవ మహాసభ నేతలు తదితరులు పాల్గొన్నారు.

బిచ్కుంద : మహత్మబసవ్వేరుడి జయంతి వేడుకలను అంగరంగ వైభవంగా వీరశైవలింగాయత్‌లు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బసవేశ్వర చౌక్‌లో జయంతి సందర్భంగా బిచ్కుంద మఠాధిపతి సోమలింగ శివాచార్య మహాస్వామిజీ జెండా ఆవిష్కరణ చేసి బసవేశ్వరుడికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. బసవేశ్వర చిత్రపటంతోబైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మల్లికార్జున అప్పశెట్కార్, మాజీ ఎమ్మెల్యే అరుణతార, నల్చర్ రాజు,మాజీ వైస్ ఎంపీపీ రాజుపటేల్ పాల్గొన్నారు.

పిట్లం :మండలంలోని కంబాపూర్ గ్రామంలో వీరశివ లింగాయత్ ఆద్వర్యంలో ఏర్పాటు చెసిన భసవేశ్వర విగ్రహన్ని కౌలాస్ పీఠాదిపతి మల్లిఖార్జునఅప్ప స్వామి అవిష్కరణ చెశారు.బుదవారం విగ్రహ విష్కరణ అనంతరం స్వామిజీ మాట్లాడుతూ విశ్వగురు మహత్మా భసవేశ్వర జయంతీ సందర్బంగా విగ్రహ అవిష్కరణ చేయడం చాలా సంతోకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రమోద్‌పటేల్, రమేష్‌దెశాయ్, సంగప్ప, రాజుపటేల్, సంగప్పదెశాయ్, గ్రామాస్తులు పాల్గోన్నారు.

సత్తా చాటిన పదోతరగతి విద్యార్థులు


వందశాతం ఉత్తీర్ణత సాధించిన చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 30: కమ్మర్‌పల్లి మండల విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణతను సాధించారు. ఇందులో చౌట్‌పల్లి, హసాకొత్తూర్, అమీర్‌నగర్, కోనాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, 1 కస్తూర్బా, 4 ప్రైవేటుపాఠశాలలు (శ్రీవిద్యాసాయి, మినిమి, ఉషాజ్యోతి, విజ్ఞానజ్యోతి) పాఠశాలలు వందశాతం రిజల్ట్ సాధించాయి. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో చౌట్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థినిలు సభాసాదియా 572, సీహెచ్.శ్రీవల్లి 571, ఏ భవిత 566 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలువగా మండల కేంద్రంలోని విజ్ఞానజ్యోతి పాఠశాల విద్యార్థిని నందగిరి హర్షిత్ 589 మార్కులతో మండల టాపర్‌గా నిలిచాడు. మండలంలోని హాసాకొత్తూర్, చౌట్‌పల్లి, బషీరాబాద్‌లో, అమీర్‌గర్, కోనాపూర్, కస్తూర్బా పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా ఉప్లూర్‌లో 94, శాతం. కమ్మర్‌పల్లి 95 శాతం, కోనాసముందర్ 99 శాతం రిజల్ట్ సాధించాయి.

మండల టాపర్‌గా ఒడ్డేటి అఖిల్


ఒడ్డేటి అఖిల్

ఎడపల్లి : బుధవారం వెలువడిన పదోతరగతిపరీక్షల్లో ఒడ్డేటి అఖిల్ 569 మార్కులు సాధించి ఎడపల్లి మండల టాపర్‌గా నిలిచాడని మండల విద్యాశాఖ అధికారి శివలింగాలప్ప తెలిపారు. మండలంలోని పోచారం గ్రామానికి చెందిన ఒడ్డేటి అఖిల్ మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో చదివి మండల టాపర్‌గా నిలిచాడని, అదేవిధంగా ఎడపల్లి గురుకుల బాలికల పాఠశాలలో చదివిన నాగంపేట గ్రామానికి చెందిన దాసరి ఆధిత్య 566 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. ఇటీవల జరిగిన పదవ తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు బుధవారం వెలువరించగా ఎడపల్లి మండలంలో 96.52శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో శివలింగాలప్ప తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 403మంది విద్యార్థులు పరీక్షలకు హజరు కాగా ఇందులో 389మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొన్నారు. మండలంలోని మహాత్మా జ్యోతిబాపూలే (బాలుర పాఠశాల)కు చెందిన ఒడ్డేటి అఖిల్ 600మార్కులకు గాను 569 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవగా ద్వితీయ స్థానంలో మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన దాసరి ఆతిధ్య 600మార్కులకు గాను 566మార్కులు సాధించారని ఆయన వివరించారు. అలాగే తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల ఎడపల్లిలో 100శాతం, జడ్పీహెచ్‌ఎస్ పోచారం 100శాతం, జడ్పీహెచ్‌ఎస్ జానకంపేట 100శాతం, జడ్పీహెచ్‌ఎస్ కుర్నాపల్లి 100శాతం, మహాత్మా జ్యోతిబాపూలే బాలుర పాఠశాలలో 98.27శాతం, జడ్పీహెచ్‌ఎస్ తె/మీ పాఠశాల ఎడపల్లి 97.05శాతం, నెహ్రూనగర్ ఉర్దూ మీడియం 96.96శాతం, జడ్పీహెచ్‌ఎస్ ఉర్దూ మీడియం ఎడపల్లి 96.42శాతం, జడ్పీహెచ్‌ఎస్ జైతాపూర్ పాఠశాల 95.83శాతం, ఏఆర్పీ క్యాంపు గ్రామ జడ్పీఎచ్‌ఎస్ పాఠశాలలో 92.30శాతం, జడ్పీఎచ్‌ఎస్ రాణాకలాన్ పాఠశాలలో 88.88శాతం, ఎడపల్లి కేజీబీవీ పాఠశాల 82.35శాతం, జడ్పీఎచ్‌ఎస్ మంగల్‌పాడ్ పాఠశాలలో 81.81శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో తెలిపారు.


లావణ్య

నవీపేట : నవీపేట మండలంలో 97.88శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో అశోక్ తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 616మంది విద్యార్థులు పరీక్షలకు హజరు కాగా ఇందులో 603మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఆయన పేర్కొన్నారు. మండలంలోని టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ(బాలికల పాఠశాల)కు చెందిన నేనావత్ లావణ్య 600మార్కులకు గాను 577 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలవగా ద్వితీయ స్థానంలో మండల కేంద్రంలోని స్కాలర్స్ మోడల్ స్కూల్‌కు చెందిన కే.అమితోష్ 600మార్కులకు గాను 572మార్కులు సాధించారని ఆయన వివరించారు. అలాగే జడ్పీహెచ్‌ఎస్ జన్నేపల్లి 100శాతం, జడ్పీహెచ్‌ఎస్ నాళేశ్వర్ 100శాతం, జడ్పీహెచ్‌ఎస్ బినోల 100శాతం, జడ్పీహెచ్‌ఎస్ నాగేపూర్ 93శాతం, జడ్పీహెచ్‌ఎస్ నవీపేట బాలుర పాఠశాల 98శాతం, దర్యాపూర్ ఉర్దూ మీడియం 91శాతం, జడ్పీహెచ్‌ఎస్ అభంగపట్నం 93శాతం, జడ్పీహెచ్‌ఎస్ నవీపేట బాలికల పాఠశాల 94శాతం, మోకన్‌పల్లి కేజీబీవీ పాఠశాల 100శాతం, టీఎస్ మోడల్ పాఠశాల 100శాతం, టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ బాలికల పాఠశాల నవీపేట 100 శాతం, లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ 100శాతం, స్కాలర్స్ హైస్కూల్ 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈవో తెలిపారు.

రెంజల్ మండల టాపర్‌గా అయేషా జాబీన్


అయేషా జాబీన్

రెంజల్ : బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి అయేషా జాబీన్ 600 మార్కులకు గాను 569మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. మండలంలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపాల్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు, మండల ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. రెంజల్ మండల కేంద్రానికి చెందిన అయేషా జాబీన్ మండల టాపర్‌గా నిలవడంతో విద్యార్థినిని అభినందించారు.

● పదిలో సత్తాచాటిన ప్రభుత్వ పాఠశాలలు

బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రెంజల్ మండలం 98.87శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో ఆంజనేయులు తెలిపారు. మండలంలో మొత్తం విద్యార్థులు 445మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 440మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, మండలంలో 98.87శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ఒకటి, రెండు పాఠశాలలు మినహా మిగత పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. రెంజల్ జిల్లా పరిషత్ పాఠశాల వందశాతం, కందకుర్తి పాఠశాల వందశాతం, జడ్పహెచ్ఎస్ తాడ్‌బిలోలి, తెలంగాణ మోడల్ స్కూల్, తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల, జడ్పీహెచ్ఎస్ కూనేపల్లి పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయని ఆయన తెలిపారు.

ఉమ్మడి కోటగిరిలో 92శాతం ఉత్తీర్ణత


టాపర్ విక్రమ్

కోటగిరి : కోటగిరి, పొతంగల్ మండలాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాలలో 92శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు కోటగిరి ఎంఈవో శ్రీనివాస్ రావు తెలిపారు. పొతంగల్ జిల్లా ప్రభుత్వ పాఠశాలలో రితిక 546మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. ఉర్దూ మీడియంలో చాంద్‌బీ 538మార్కులతో ద్వితీయ స్థానం, కారేగాం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని త్రివేణి 527మార్కులతో తృతీయ స్థానం సాధించింది. కోటగిరి మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని శీరిషా 541 మార్కులతో మండల టాపర్‌గా నిలవగా, మైనారిటీ గురుకుల పాఠశాలకు చెందిన రాహుల్ 5347మార్కులతో ద్వితీయ స్థానం, కోటగిరి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని కళ్యాణి 523మార్కులతో తృతీయ స్థానం సాధించింది. ప్రైవేటు విభాగంలో శ్రీవేద పాఠశాలకు చెందిన విక్రమ్ 559మార్కులతో ఉమ్మడి మండల టాపర్‌గా నిలిచారు. యశశ్రీ పాఠశాలకు చెందిన అమ్ములు 558మార్కులతో ద్వితీయ స్థానం, శ్రీవివేకానంద పాఠశాలకు చెందిన విద్యార్థిని కీర్తన 523మార్కులతో తృతీయ స్థానం సాధించింది.


విద్యార్థి హర్షిత్‌ను అభినందిస్తున్న పాఠశాల యాజయాన్యం

రుద్రూరు కేజీబీవీలో వందశాతం ఉత్తీర్ణత

రుద్రూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. 40మంది విద్యార్థులకు గాను 40మంది ఉత్తీర్ణులయ్యారు. జీ.శివాని 577మార్కులు, జీ.శృతి 565మార్కులు, మధుశ్రీ 559మార్కులు, వీక్షిత 550మార్కులు, భార్గవి 552మార్కులు సాధించారు. తమ పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించడం పట్ల అధ్యాపకులు, గ్రామస్థులు విద్యార్థులను అభినందించారు.

జక్రాన్‌పల్లి టాపర్లుగా నిత్య, హారిణి

జక్రాన్‌పల్లి :పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పరిధిలోగల గాంధీనగర్ పాఠశాలకు చెందిన ఎస్.నిత్య 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా, ఆదర్శ పాఠశాలకు చెందిన ఏ.హరిణి 579 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిచింది. మండలంలోని 16 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. అన్ని పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల ఎంఈవో శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేల్పూర్ మండలంలో 99.73 శాతం ఉత్తీర్ణత

వేల్పూర్ : బుధవారం వులవడిన పదవతరగతి పరీక్ష ఫలితాల్లో వేల్పూర్ మండలం 99.73 శాతం ఉత్తీర్ణత సాధించింది. రామన్నపేట్, పచ్చల నడికుడ, పడిగెల్, అంక్సాపూర్, కుకునూర్, మోతె, లక్కోర, కేజీబీవి పాఠశాల్లో వంతశాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా వేల్పూర్ పాఠశాలలో 99 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో రేణుక తెలిపారు.

మ్యాట్రిక్స్‌కు అత్యధిక మార్కులు

వర్ని : పదో తరగతి ఫలితాలు బుధవారం ఎస్సెస్సీ బోర్డు ప్రకటించగా వర్ని మండల కేంద్రంలోని మ్యాట్రిక్స్ పాఠశాల విద్యార్థులు 48శాతం మంది 500ఆపైన మార్కులు సాధించారు. పాఠశాలకు చెందిన విఘ్నేష్ 570మార్కులు, విజయ్ 566మార్కులు, అక్షయ్ కుమార్ 565మార్కులు సాధించారు. తొమ్మిది మందికి 550కి పైగా మార్కులు వచ్చాయి. పాఠశాల అధ్యాపకులు వీరిని అభినందించారు.


మోస్రా మండల టాపర్ కార్తీక్

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

మోస్రా : చందూర్, మోస్రా మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు దీటుగా ప్రతిభ కనబర్చారు. మోస్రా మండలంలోని చింతకుంట, గోవూర్, మోస్రా జిల్లా పరిషత్ పాఠశాలలో ఒక్క విద్యార్థి మినహా అందరు మంచి మార్కులతో పాసయ్యారన్నారు. అదే విధంగా మోస్రా, గోవూర్ పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత సాధించారని మోస్రా మండల మొదటి ర్యాంక్ జీ.కార్తీక్ 535మార్కులు సాధించారు. ఏ.సామ్రాట్ 524మార్కులతో రెండవ స్థానంలో నిలిచారు. ఈ విద్యార్థులు మోస్రా మండల కేంద్ర పాఠశాల విద్యార్థులు అని ఈ సందర్భంగదా విద్యార్థులను అభినందిస్తూ పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చిన సందర్భంగా సంతోషంగా ఉందని మండల విద్యాశాఖ అధికారి నాగనాథ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు.

బోధన్ ఇందూర్ హైస్కూల్ విద్యార్థుల ప్రభంజనం


టీ.సంజన 588/600


ఎం.ఐశ్వర్య582/600


జే.సంజన 572/600


శివ కీర్తన 571/600

బోధన్‌రూరల్,ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): పదవ తరగతి పరీక్ష ఫలితాలలో బోధన పట్టణానికి చెందిన ఇందూర్ హైస్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. పాఠశాల విద్యార్థిని టీ.సంజన 588/600మార్కులు సాధించి రాష్ట్రస్థాయి ఉత్తమ మార్కులు సాధించి బోధన్ పేరు ప్రఖ్యాతలు నిలబెట్టారని కరస్పాండెంట్ కొడాలి కిషోర్ అన్నారు. ఎం.ఐశ్వర్య 582మార్కులు, కీర్తన 567మార్కులు సాధించారన్నారు. 550మార్కులకు పైగా 21మంది విద్యార్థులు, 500మార్కులకు పైగా 120మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. సబ్జెక్టుల వారిగా 51 మంది విద్యార్థులు 10గ్రేడ్ పొందగా హిందిలో 100, ఇంగ్లీష్‌లో 69, గణితంలో 53, సైన్స్‌లో 55, సాంఘిక శాస్త్రంలో 75, విద్యార్థులు గ్రేడ్‌లు సాధించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ కొడాలి కిషోర్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని టీ.సంజన 588మార్కులు సాధించడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

బోధన్‌రూరల్,ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): బోధన్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతిఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం బోధన్ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో వచ్చిన దరఖాస్తుల సంఖ్య, అర్హులైన వారి వివరాలు తదితర అంశాలపై చర్చించారు. సొంత జాగా ఉండి కట్టుకోవడానికి ముందుకు వచ్చిన వారికి, నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు విడతల వారిగా డబ్బులు జమ చేస్తారన్నారు. కార్యక్రమంలో హౌసింగ్, సంబంధిత శాఖ అధికారులు, ఏసీపీ శ్రీనివాస్, పీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, శరత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో బసవేశ్వర జయంతి


సబ్‌కలెక్టర్ కార్యాలయంలో బసవేశ్వర జయంతి వేడుకలు

బోధన్‌రూరల్,ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం అధికారికంగా బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతో బసవేశ్వర చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజ్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు దేశాయ్, నాయకులు పురాణే అజయ్ కుమార్, యాదు, వీరశైవ సమాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సాలూర మండల కేంద్రంలో వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ సమాజ్ ప్రతినిధులు మాట్లాడుతూ బసవేశ్వర బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన వీరశైవ ధర్మాన్ని స్వీకరించారని అన్నికులాలు, మతాలకు ప్రాధాన్యతను ఇస్తూ కుల, మత భేదం లేదని తెలిపిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడని కొనియాడారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అన్ని కులాల పెద్దలు పాల్గొన్నారు.

కోటగిరి : రుద్రూరు మండలంలోని రుద్రూరు, సులేమాన్ నగర్ గ్రామాలలో బుధవారం మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సులేమాన్ నగర్ గ్రామంలోని శ్రీ స్వయంభు బసవేశ్వర ఆలయంలో బసవేశ్వర జయంతి వేడుకలను ప్రత్యేకంగా నిర్వహించారు. స్వామివారికి రుద్రాభిషేకం, మంగళ హారతులతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారి పరమేష్, ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. కోటగిరి, పొతంగల్ మండలాల్లో బుధవారం మహాత్మ బసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పొతంగల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో వీరశైవ లింగాయత్ సమాజ్ ఆధ్వర్యంలో బసవేశ్వరుడి విగ్రహానికి పూలమాలలు వేసి మహిళలు మంగళహారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లింగాయత్ సమాజ్ సభ్యులు శాంతేశ్వర్ పటేల్, కుశాల్ పటేల్, మాధవ రావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ఇసుక టిప్పర్ల పట్టివేత

రెంజల్,ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు. నీలా శివారులోని వాగు నుంచి అక్రమంగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్లను సాటాపూర్ వద్ద పట్టుకుని కేసు నమోదు చేసి వాహనాలను అదుపులోకి తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు.

'వైద్యసేవలు అందించడం అభినందనీయం'

కమ్మర్‌పల్లి, ఏప్రిల్ 30: (ఆంధ్రజ్యోతి) : భీమ్‌గల్ లాంటి మారుమూల గ్రామాల్లో హైదరాబాద్ తరహా కార్పొరేట్ వైద్యసేవలు అందించడం అభినందనీయమని భీమ్‌గల్ ఎస్ఐ మహేష్ అన్నారు. భీమ్‌గల్ పట్టణంలో ని వేల్పూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన నిహారిక పిల్లల వైద్యానుపత్రిని విశ్రాంత డీఎంహెచ్‌వో డాక్టర్ బసంత్ రెడ్డితో కలిసి ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భీమ్‌గల్ పట్టణంలో పిల్లల వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంతవాసులకు ఏదైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే వ్యయప్రయాసాలతో దూరప్రాంతాలకువెళ్లి వైద్యం చేయించుకునే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు తక్కువ ఖర్చులతో పిల్లలకు మెరుగైనవైద్యసేవలు అందుబాటులోకి వచ్చాయని ఈ అవకశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అసుపత్రి డైరెక్టర్ మల్లేల క్రాంతి, గాండ్ల శేఖర్, తరుణ్, నందకిషోర్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి ఎస్సైగా మాలిక్ రహమాన్


ఎస్సై మాలిక్ రహమాన్

జక్రాన్‌పల్లి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): జక్రాన్‌పల్లి ఎస్సైగా మాలిక్ రహమాన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నిర్మల్ జిల్లా లక్ష్మణచంద ఎస్సైగా విధు లు నిర్వహించి బదిలీపై జక్రాన్‌పల్లి ఎస్సైగా వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. ఇదివరకు జక్రాన్‌పల్లి ఎస్సైగా ఉన్న సీహెచ్ తిరుపతి వీఆర్‌కు వెళ్లారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి

● దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేబీ రాజు


సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

బోధన్‌రూరల్,ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): నేటి యువత మహనీయుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని దళిత సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేబీ రాజు అన్నారు. బుధవారం రాత్రి బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మహనీయుల జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత దేశంలో ఉన్న కుల వివక్షతను, అంటరాని తనాన్ని అంతమొందించడానికి ఈ మహనీయులు జీవితాలను అర్పించారన్నారు. కార్యక్రమంలో గాలి వినోద్ కుమార్, టీజేఏసీ చైర్మన్ మాజీ డీఎస్ ప్యాకల్టీ ఆఫ్ లా తెలంగాణ, డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ప్రొఫెసర్ హైదరాబాద్, ప్రముఖ సీనియర్ న్యాయవాది నీరడి ఈశ్వర్, ఉభయ తెలుగు రాష్ట్రాల కేంద్ర గిడ్డంగుల సంస్థ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరిమి కోటేశ్వర్ రావు, సంతోష్ నాయక్, నీరడి ఈశ్వర్, నీరడి రవికుమార్, కొండ్ర వెంకటి, రాహుల్, కారం స్వామి, సూర్యకాంత్, శ్యామ్‌లతో తదితరులు పాల్గొన్నారు.

భక్తి ప్రపత్తులతో అక్షయ తృతీయ

నిజామాబాద్ కల్చరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి):అక్షయ తృతీయ పర్వదినాన్ని జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈరోజున నిర్వహించే పూజ, ధానం అత్యంత శ్రేష్ఠం అని పండితులు చెప్పడంతో అక్షయ తృతీయ ప్రత్యేక పూజలతో పాటు శుభకార్యక్రమాలు చేపట్టారు. సంవత్సరంలో వచ్చే శుభ ముహూర్తం అక్షయ తృతీయ కావడంతో జిల్లా వ్యాప్తంగా వందలాదిగా శుభకార్యక్రమాలు జరిగాయి. ఆలయాల్లో పర్వదినాన్ని పురస్కరించుకొని అభిషేకాలతో పాటు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. పలు ఆలయాల్లో దేవతామూర్తులకు చందనోత్సవాన్ని జరిపారు. అక్షయ తృతీయ రోజున చేసే ధానం అత్యంత శ్రేష్ఠం అని చెప్పడంతో నదీతీర ప్రాంతాల్లో నదీస్నానాలు ఆచరించి ధాన ధర్మాలు చేశారు. జిల్లా వ్యాప్తంగా అక్షయ తృతీయ పర్వదినం సందడి సంతరించుకుంది. అక్షయ తృతీయ పర్వదినం రోజునే పరుశురాముడు జన్మించారని పురాణం ద్వారా తెలుస్తుంది. దీంతో జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పరుశురాముని జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరుశురాముని చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎస్ఆర్ యాజమాన్యం

ఉత్తమ ఫలితాలు సాధించిన ఎస్ఆర్ విద్యార్థులు

నగరంలోని ఎస్ఆర్ పాఠశాలల విద్యార్థులు పది ఫలితాలలో సత్తాచాటారు. విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణతతో పాటు రాష్ట్రస్థాయి మార్కులు సాధించినట్లు జోనల్ ఇన్‌చార్జ్‌లు ప్రణీత్‌కుమార్ తెలిపారు. 580కి పైగా 5గురు విద్యార్థులు మార్కులు సాధించగా 570కి పైగా 16 మంది, 560కి పైగా 58 మంది 500లకు పైగా 192 మంది మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యా ర్థులను విద్యాసంస్థల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు ఇషక్‌హైమద్, సరళ, మేరీ పాల్గొన్నారు.

'పది'లో సత్తా చాటిన ప్రైవేట్ పాఠశాలలు

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : 10వ తరగతి వార్షిక ఫలితాలలో జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు సత్తాచాటాయి. పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించడంతో పాటు కొన్ని ప్రైవేటు స్కూళ్లు వందశాతం ఫలితాలను సాధించాయి.



ఎఫ్.ఇశిత (588/600)



కె.యునీస్ సోషన్ (587/600)



బి.తనుశ్రీ (586/600)

ఉత్తమ ఫలితాలు సాధించిన విజయ్ విద్యార్థులు

పదవ తరగతి ఫలితాలలో విజయ్ హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎఫ్. ఇశిత (588/600), కె.యునీస్ సోషన్ (587/600), బి.తనుశ్రీ (586/600), ఖుషి బుద్దదేవ్ (585/600), రౌదా జహీన్ (585/600) మార్కులు సాధించారు. అదేవిధంగా 188 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. 158 మంది విద్యార్థులు 500 మార్కులు సాధించినట్లు పాఠశాల వ్యవస్థాపకురాలు అమృతలత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ప్రభాదేవి, డైరెక్టర్లు వసంత, సుజాత, ప్రిన్సిపాల్ విజేతలు పాల్గొన్నారు.

అభ్యాస స్కూల్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న అభ్యాస యాజమాన్యం

నగరంలోని వినాయక్‌నగర్‌లో గల అభ్యాస పాఠశాల 10 ఫలితాలలో వందశాతం రిజల్ట్ సాధించింది. పాఠశాలకు చెందిన విద్యార్థులు డి.అక్షయ 574/600, ఎస్.రిషిత 572/600, సీహెచ్ వైష్ణవి 568/600, జునైదా అన్మోల్ 567/600, వరుణ్‌సాయి 554/600 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చెన్న అన్నపూర్ణ తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్ పి.శ్రీనివాస్ విద్యార్థులను అభినందించారు.

సేయింట్ జేవియర్స్ స్కూల్‌లో..

నగరంలోని వర్ని రోడ్‌లో గల సేయింట్ జేవియర్స్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాలు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన డి.సాత్విక 581/600 మార్కులు సాధించింది. సీహెచ్ మనోజ్ఞ 560/600, బి.శృతిక 558/600, మధురిమ 538/600 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ లతాగౌడ్ తెలిపారు.



డి.సాత్విక 581/600

సత్తా చాటిన విశ్వవికాస్ విద్యార్థులు

నగరంలోని గాయత్రీనగర్‌లో గల విశ్వవికాస్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఫలితాలను సాధించారు. పాఠశాలకు చెందిన నందిని 575/600, సాయికృష్ణ 574/600, వర్ధిక్ 564/600, బి.యశస్వి 563/ 600, జి.సహస్ర 551/600 మార్కులు సాధిం చడంతో పాటు వంద శాతం ఫలితాలు సాధించి నట్లు పాఠశాల కరస్పాండెంట్ సుస్మిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పలువురు ప్రముఖులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న విశ్వవికాస్ యాజమాన్యం



టి.శివరాజ్



జె.మనస్విని

అరవిందో పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నగరంలోని దుబ్బాలో గల అరవిందో పాఠశాల విద్యార్థులు పది ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. శివరాజ్ 556/600, జె.మనస్విని 555/600, జి.స్వాతి 553/600, బి.స్వప్న 545/600 మార్కులు సాధించడంతో పాటు 22 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ లింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ సంధ్యారాణి అభినందించారు.

వాసు హైస్కూల్ విద్యార్థులకు ఉత్తమ మార్కులు

నగరంలోని దుబ్బలో గల వాసు హైస్కూల్ విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కర్నాటి వాసు అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు వి.శృతిక 581/600, బి.వర్ష 546/600, జి.నవ్య 545/600, బి.షన్మిత 531/600, శ్రీచరణ్ 525/600, డి.సంకీర్తన 518/600 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న వాసు స్కూల్ యాజమాన్యం

రవి హైస్కూల్‌లో వంద శాతం ఉత్తీర్ణత

నగరంలోని సుభాష్‌నగర్‌లోగల రవి హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ మ హేందర్‌రెడ్డి, కరస్పాండెంట్ సరళ మహేందర్‌రెడ్డిలు అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రద్యుమ్న 563/ 600, దీపిక 561/600, విఘ్నేష్ 560/600, జోషువా 555/ 600 మార్కులు సాధించడంతో పాటు 27 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారన్నారు. పాఠశాలలో 100 శాతం ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు.



ప్రద్యుమ్న 563/600

రాష్ట్రస్థాయి మార్కులతో పదిలో సత్తా చాటిన కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులు

● స్టేట్ టాప్ ర్యాంకు సాధించిన ఎస్.క్రితి

నిజామాబాద్ అర్బన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): 10వ తరగతి వార్షిక ఫలితాల్లో నగరంలోని కాకతీయ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులతో మరోసారి జిల్లా సత్తా చాటారు. కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్.క్రితి రాష్ట్ర స్థాయి ఉత్తమ మార్కులు సాధించి జిల్లా సత్తా చాటింది. 596/600 మార్కులు సాధించింది. పాఠశాలకు చెందిన విద్యార్థులు నిత్యేష్ (591/600), అఖిల్ (590/600), డి.కృతి (587/600), సాయి శ్రేయాస్ (586/600), జి.వర్షిణి (586/600), కౌషిక్ ప్రసాద్ (585/600), అబీబా సిద్ధీఖి (585/600), గౌతమ్ (585/600), జశ్వంత్ (584/ 600), ఆస్టాగౌర్ (583/600), ఎస్.భవాని (582/ 600), జె.యోచన (582/600), బి.అక్షర (581/600), కె.సహస్ర (580/600) మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో టాప్ మార్కులు సాధించారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, విద్యార్థులపై అనునిత్యం పర్యవేక్షణ చేసే ఇన్‌చార్జిలు, నాన్‌టీచింగ్ స్టాఫ్, తల్లిదండ్రుల ప్రోత్సాహం, అనుభవం కలిగిన యాజమాన్యం కృషి వల్లే ఈ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ ఫరీదుద్దీన్ తెలిపారు. కాకతీయ ఒలంపియాడ్ స్కూల్‌లో పాఠశాల స్థాయి నుంచే ఐఐటి ఉండటం వల్ల ప్రణాళిక బద్దంగా ఇంటర్మీడియెట్‌లో, జాతీయ స్థాయి ఐఐటి మెడికల్ పరీక్షలో విద్యార్థులు రాణిస్తున్నారని.. 2024, 2025 ఐఐటి జేఈఈ మెయిన్స్ ఫలితాలే ఇందుకు నిదర్శనం అని డైరెక్టర్ సీహెచ్ రామోజీరావు అన్నారు. పాఠశాల స్థాయి నుంచే ఐఐటి మెడికల్ ఫౌండేషన్ ఉదయం, రెగ్యూలర్ సిలబస్ తరగతులు మధ్యాహ్నం నిర్వహిస్తూ ప్రతీరోజు ప్రతీ సబ్జెక్టుకు కాలేజీ స్థాయి లెక్చరర్లతో శిక్షణ ఇవ్వడం వల్లే ఈ ఫలితాలు సాధించినట్లు డైరెక్టర్ తేజస్విని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను డీఈవో అశోక్, విద్యాసంస్థల చైర్‌పర్సన్ విజయలక్ష్మి, డైరెక్టర్ రాజా, ప్రిన్సిపాళ్లు రణదీష్ శర్మ, నటరాజ్, గిరిధర్‌రాజు, చంద్రశేఖర్, తదితరులు అభినందించారు.



సాయి శ్రేయాస్ (586/600)



జి.వర్షిణి (586/600)

పాఠశాల స్థాయి నుంచే ఐఐటీ ఫౌండేషన్ : ఎస్.క్రితి

పాఠశాల స్థాయి నుంచే ఐఐటీ ఫౌండేషన్ ప్రోగ్రాంను కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో బోధిస్తున్నారు. దీనివల్లే ఒలంపియాడ్ ఎగ్జామ్స్‌తో పాటు పదవ తరగతి ఫలితాల్లో ఉత్త మ ఫలితాలు సాధించాను. ప్రణాళికబద్ధమైన తరగతులు, టీచర్ల పర్యవేక్షణ వల్లే నేను 596 మార్కులు సాధించాను. ప్రతిరోజు 9గంటలు చదివేదాన్ని. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలనేది నా కోరిక.

ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే: అఖిల్



పాఠశాలలో ఎప్పటికప్పుడు సందేహాలను ఉపాధ్యాయులు నివృత్తి చేసేవారు. నిష్ణాతులైన అంతర్జాతీయ వ్యక్తిత్వ నిపుణుల చేత నిర్వహించిన తరగతులు పరీక్షల్లో ఏ విధంగా సిద్ధం కావాలనే విషయంలో ఎంతో సహాయపడ్డాయి. నేను 590 మార్కులు సాధించడంలో వ్యక్తిత్వ వికాస తరగతులు ఎంతగానో ఉపయోగపడ్డాయి. కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో చదవడం వల్లే నేను ఈ స్థాయి మార్కులు సాధించినందుకు మేనేజ్‌మెంట్‌కు ధన్యవాదాలు.

ప్రణాళిక బద్ధమైన తరగతుల నిర్వహణ వల్లే ఈ మార్కులు : నిత్యేష్



కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే ప్రణాళిక బద్ధమైన తరగతుల నిర్వహణ ఉపాధ్యాయుల పర్యవేక్షణ వల్లే నేను 591 మార్కులు సాధించాను. మా పాఠశాలలో ఉదయం జనరల్ సిలబస్, మధ్యాహ్నం నుంచి ఐ ఐటీ ఫౌండేషన్ సిలబస్ తరగతులు నిర్వహిస్తున్నారు. భవిష్యత్తులో ఐఐటీలో సీటు సాధించాలనేది నా లక్ష్యం.

క్రీడలతో పాటు అన్ని రంగాల్లో ప్రోత్సాహం : డి.కృతి



కాకతీయ ఒలంపియాడ్ పాఠశాలలో అన్ని రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. క్రీడలతో పాటు రోబోటిక్స్ ఇలా అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తున్నారు. క్రీడల వల్ల మానసిక శారీరక పెరుగుదలతో పాటు చదువుపై కూడా ఏకాగ్రత పెట్టగలుగుతున్నాను. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్లే 587 మార్కులు సాధించగలిగాను. భవిష్యత్తులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కావాలనేది నా కోరిక.

నలంద స్కూల్‌లో ఉత్తమ ఫలితాలు

నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులో గల నలందా హైస్కూల్ విద్యార్థులు పది ఫలితాలలో ఉత్తమ ఫలితాలను సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.లాస్య 559/600, ఎస్.మనోజ్ కుమార్ 557/600, డి.సూర్య 557/600, జి.నిర్విజ్ఞ 555/600, కె.వర్ష 550/600 మార్కులు సాధించినట్లు పాఠశాల అధ్యక్షుడు మురళికృష్ణ తెలిపారు. ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేసిన విద్యార్థులను, తల్లిదండ్రులకు, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు నంగునూరి ప్రకాశం, ఇంగు శ్రీనివాస్, ఇంగు నేహా, పద్మావతి, తనుజ, మురళి తదితరులు పాల్గొన్నారు.



మనోజ్ కుమార్ 557/600

విశ్వభారతి పాఠశాల విద్యార్థుల సత్తా

నగరంలోని వినాయక్‌నగర్‌లో గల విశ్వభారతి పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సంగం తేజస్వి 557/600, చౌకి ప్రవళిక 546/600 మార్కులు సాధించగా రాజేష్‌కుమార్ 542/600 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్యాంసుందర్‌రెడ్డి తెలిపారు. 500లకు పైగా 43 శాతం విద్యార్థులు, 450 నుంచి 499 మధ్య 23 శాతం విద్యార్థులు మా ర్కులు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను అడ్మినిస్ట్రేటర్ సుధీర్ రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ రేఖరెడ్డి, తదితరులు అభినందించారు.



విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



నమిత్



జ్యోతిర్మయి

నగరంలోని ఎన్‌జీవోస్ కాలనీలోగల విజ్ఞాన్ హైస్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సేఫూర్ జయసింహాగౌడ్, కరస్పాండెంట్ కవితగౌడ్‌లు అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎన్.నమిత్‌కుమార్ 566/600, టి.జ్యోతిర్మయి 547/600 మార్కులు సాధించడంతో పాటు 22 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కు లు సాధించగా 100 శాతం ఫలితాలు సాధించినట్లు వారు తెలిపారు.

పది ఫలితాలలో విజయసాయి విద్యార్థుల జయకేతనం

● 414మంది విద్యార్థులకు ఉత్తమ ఫలితాలు

బోధన్‌రూరల్,ఏప్రిల్30(ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని విజయసాయి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో విజయ దుందుంబి మోగించారు. ఈ సందర్భంగా విజయసాయి పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమోహన్, చక్రవర్తిలు మాట్లాడుతూ తమ పాఠశాలలో 414మంది విద్యార్థులు పదవ తరగతిలో ఉండి ప్రతి ఒక్కరు మంచి ఫలితాలతో పాసయ్యారని పేర్కొన్నారు. 414మంది విద్యార్థులు ఉండగా ఏ విద్యార్థి కూడా ఫెయిల్ కాలేదని ప్రతీ విద్యార్థి మంచి ఫలితాలు సాధించారన్నారు.



శ్రీనిధి 584/600



ప్రతీక్ 584/600

మాతృశ్రీ విద్యార్థుల ప్రభంజనం

బోధన్‌రూరల్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): బోధన్ పట్టణంలోని మాతృశ్రీ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో తమ ప్రభంజనాన్ని చాటారు. బుర్రివార్ రితిక 585/600 మార్కులు, జోరిగల సాత్విక్ 584/600మార్కులు, శ్రావ్య 581/600మార్కులు, ఎల్ల మేధాశ్రీ 579/600మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ దిగంబర్ తెలిపారు. తమ పాఠశాలలో 560కి పైగా 16మంది విద్యార్థులు మార్కులు సాధించారని, 550కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 22మంది, 500కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 84మంది ఉన్నారని వివరించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



బుర్రివార్ రితిక 585/600

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఫలితాలు అధ్వానం

● లెక్చరర్లు లేక కుంటుపడ్డ విద్యాబోధన ● నాగిరెడ్డిపేట కళాశాలలో నిల్ రిజల్ట్ ● ఇంటర్ ఫస్టియర్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ఎనిమిది కళాశాలలు

నాగిరెడ్డిపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లోనూ నాణ్యమైన విద్య బోధన జరుపుతామని, ఉత్తమ ఫలితాలను సాధిస్తామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం, పాలకులు, ఆచరణలో మాత్రం తగు చర్యలు చేపట్టకపోవడంతో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యాబోధన కుంటుపడి పరీక్ష ఫలితాలు పూర్తిగా అడుగంటాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లెక్చరర్ల కొరత, గదుల కొరత, కనీస సౌకర్యాలు లేకపోవడం తదితర కారణాల దృష్ట్యా ప్రభుత్వ కళాశాలలు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంలో పూర్తిగా వెనుకబడ్డాయి. జిల్లాలో నాగిరెడ్డిపేట మండల కేంద్రంతో పాటు పలు మండలాలకు కొత్తగా మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ బోర్డు అధికారులు కళాశాలలను నామమాత్రంగా ప్రారంభించారు. ఒకరిద్దరూ లెక్చరర్లతో విద్యాబోధన జరిపించారు. నూతన కళాశాలో తగినంత మంది లెక్చరర్లను నియమించడంలో విదాయర్థులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. దీంతో విద్యార్థులకు సరైన విద్యా బోధన జరగక విద్యార్థులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మెరుగైన ఫలితాలు సాధించడంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు పూర్తిగా వెనుకబడ్డాయి.



నిల్ రిజల్ట్‌కే పరిమితమైన నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల

● 33వ స్థానంతో ఇంటర్ ఫలితాల్లో వెనుకబడిన జిల్లా

ఇంటర్మీడియట్ బోర్డు ఇటీవల విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో కామారెడ్డి జిల్లా 33వ స్థానంలో నిలిచి ఉత్తీర్ణత శాతంలో పూర్తి గా వెనుకబడిపోయింది. ఇంటర్ ఫస్టియర్‌లో 50.09 శాతం, ఇంటర్ సెకండియర్‌లో 56.38 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో దాదాపు 50 శాతం మంది వరకు విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అయ్యారు. జిల్లాలో వివిధ కళాశాలల్లో 8,740 మంది విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాయగా అందులో 4,378 విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. జిల్లాలో ఇంటర్ సెకండియర్‌లో 7,722 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ, అందులో 4,354 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, అందులో 4,354 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గత సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో వెనుకబడిన జిల్లా ఈ సారైనా మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రంలో జిల్లాకు గుర్తింపు వస్తుందని ఆశించిన వారికి నిరాశే మిగిలింది.

● నిల్ రిజల్ట్‌కు పరిమితమైన నాగిరెడ్డిపేట కళాశాల

కామారెడ్డి జిల్లాలో సుమారు 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా అందులో సగం కళాశాలల్లో పరీక్షల్లో ఉత్తీర్ణత పూర్తిగా అడుగంటింది. నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఈసారి నిర్వహించిన ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్షల్లో నిల్ రిజల్ట్‌కే పరిమితమైంది. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో, ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో 2024-25 విద్యా సంవత్సరంలో కళాశాలలో విద్యార్థులకు అడ్మిషన్లు తీసుకుని తరగతులను నిర్వహించారు. ఈ నూతన కళాశాలకు వివిధ గ్రూపులకు చెందిన 45 మంది విద్యార్థులు ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాయగా అందులో మొత్తం మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. దీంతో మొట్ట మొదటిసారే ఇంటర్ పరీక్షల్లో ఈ కళాశాల నిల్ రిజల్ట్‌కు పరిమితమై జిల్లా వ్యాప్తంగా ఉత్తీర్ణత సాధించడంలో పూర్తిగా వెనుక బడిపోయింది. జిల్లా వ్యాప్తంగా కేవలం నాగిరెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నిల్ రిజల్ట్ వచ్చింది.

● సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ప్రభుత్వ కళాశాలలు

జిల్లాలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఇంటర్ ఫలితాల్లో సింగిల్ డిజిట్‌కి పరిమితమయ్యాయి. జిల్లాలోని ఎనిమిది ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఇంటర్మీడియట్ ఫస్టియర్ పరీక్షల్లో సింగిల్ డిజిట్‌తోనే సరిపెట్టుకున్నాయి. జిల్లాలోని నిజాంసాగర్, సదాశివనగర్, బిక్కనూర్, ఎల్లారెడ్డి, రామారెడ్డి, తాడ్వాయి, గాంధారి, జుక్కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలు 2024-25 విద్యా సంవత్సరానికి గాను పరీక్షలు రాయగా ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ఈ కళాశాలలు ఇంటర్ ఫస్టియర్‌లో సింగిల్ డిజిట్ ఉత్తీర్ణత మాత్రమే సాధించాయి.

● వచ్చే విద్యా సంవత్సరంలోనైనా ఇంటర్ బోధన మెరుగుపడేనా?

వచ్చే 2025-26 విద్యా సంవత్సరంలోనైనా జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యా బోధన మెరుగు పడుతుందో లేదోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో వెనుకబడిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రభుత్వం రానున్న విద్యా సంవత్సరంలోనైనా కళాశాలలో తగినంత మంది లెక్చరర్‌లను నియామకం చేసి, కళాశాలల్లో విద్యార్థులకు తగిన అన్ని సౌకర్యాలను కల్పించి సక్రమమైన విద్యాబోధనను అందించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సంబంధిత విద్యాధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విష యంలో రాష్ట్ర ఇంటర్ బోర్డు, జిల్లా కలెక్టర్ తగు చర్యలు తీసుకుని జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన విద్యా ర్థులకు అందించేలా కృషి చేయాలని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

● సింగిల్ డిజిట్‌కే పరిమితమైన ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

కళాశాల	మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు	ఉత్తీర్ణులైన విద్యార్థులు
నాగిరెడ్డిపేట	45	00
నిజాంసాగర్	13	01
సదాశివనగర్	69	03
బిక్కనూరు	34	05
ఎల్లారెడ్డి	104	05
రామారెడ్డి	44	06
తాడ్వాయి	60	07
గాంధారి	53	09
జుక్కల్	68	09



ఇబ్రహీంపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పోచారం

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

● ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్‌రెడ్డి

బాన్సువాడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ప్రభుత్వ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అంబేద్కర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించొద్దు

● మండల విద్యాధికారి నాగేశ్వరరావు

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ పట్టణ, మండల పరిధిలో గుర్తింపు లేని పాఠశాలలో పిల్లలను చేర్పించవద్దని ఎంఈవో నాగేశ్వరరావు తల్లిదండ్రులకు సూచించారు. 2025 - 26 విద్యాసంవత్సరానికి గాను బాన్సువాడ పట్టణంలో కార్పొరేట్ స్థాయిలో ఎలాంటి అనుమతులు లేకుండా కొత్త పాఠశాలలను ఏర్పాటు చేస్తున్నారని, తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలన్నారు. అనుమతులు లేని పాఠశాలల్లో పిల్లలను చేర్పించుకుని వారి భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని ఆయన కార్పొరేట్ విద్యా సంస్థలను హెచ్చరించారు. అదేవిధంగా రాబోయే విద్యా సంవత్సరంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నట్లు, విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలను అందుబాటులో ఉంచనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు సిబ్బంది తదితరులున్నారు.

బాన్సువాడ బల్దియాలో బయోమెట్రిక్ హాజరు అమలు

బాన్సువాడ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): బాన్సువాడ బల్దియాలో బుధవారం నుంచి సిబ్బందికి బయోమెట్రిక్ ద్వారా హాజరును అమలు చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు తెలిపారు. విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వహించే వారికి ఈ బయోమెట్రిక్ హాజరు ఎంతగానో ఉపయోగపడుతుందని సిబ్బంది ప్రతిరోజూ బయోమెట్రిక్ ద్వారానే తమ హాజరు నమోదు చేసుకోవాలని కమిషనర్ సూచించారు.



బాల్య వివాహాలను అడ్డుకోవాలని ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

బాల్య వివాహాల నిరోధానికి ప్రతిజ్ఞ

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): అక్షయ తృతీయను పురస్కరించుకుని దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో బాల్య వివాహాల నిరోధానికి మత పెద్దలతో కలిసి ప్రతిజ్ఞ చేయించినట్లు జస్టఫర్ రైట్ సాధన సంస్థ కోఆర్డినేటర్ గిరిజా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధానికి దేశవ్యాప్తంగా జస్టఫర్ రైట్ అసెస్ టూ జస్టిస్ సంస్థ ప్రచార కార్యక్రమాన్ని చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం ఆయా దేవాలయాలు, చర్చిలు, మసీదులు ఎంపిక చేసుకుని మత పెద్దలను ఈ అంశాల పట్ల సహకరించమని కోరినట్లు తెలిపారు.



పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న దృశ్యం

పహల్గాం మృతులకు శ్రద్ధాంజలి

మద్నూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల పహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన భారతీయులకు నాయకులు స్వామిజీలు శ్రద్ధాంజలి ఘటించారు. మండల కేంద్రంలో బుధవారం సాయంత్రం ఛత్రపతి శివాజీ మహరాజ్ బసవేశ్వర మహరాజ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం జమ్మూ కశ్మీర్‌లో మృతి చెందిన పర్యాటకుల కోసం మౌనం పాటించారు. ఉగ్రవాదుల చర్యలను ఖండించారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకున్నా భారతీయుల మందరం ఒకటిగా ఉండాలని గుర్తు చేశారు కార్యక్రమంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, మాజీ ఎమ్మెల్యే గంగారాం, హనుమాన్ షిండే, కుమారి అరుణతార, మాజీ ఎంపీ బీబీ పాటిల్, బిచ్కుంద సోమయ్యప్ప స్వామి, కౌలాస్ చంద్రశేఖర్ స్వామి తదితరులు ఉన్నారు.



అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

● సీడీపీవో కళావతి

మద్నూర్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పోషక ఆహారం ఎంతో అవసరమని మద్నూర్ ప్రాజెక్టు సీడీపీవో కళావతి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీల్లో గర్భిణులకు సీమంతం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ పౌష్టికాహారం తీసుకోవడంతో గర్భిణులు, పుట్టబోయే బిడ్డ, బాలింతలు, చిన్నారులు, ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీల ద్వారా పోషకాలు కలిగిన ఆహార అందించడమే కాకుండా ప్రతీ సంవత్సరం పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పౌష్టికాహారంతో పాటు చిరు ధాన్యాల ప్రాముఖ్యత తదితర అంశాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్, అంగనవాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో తాగునీటి వృథాను అరికట్టాలి

● మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్

ఎల్లారెడ్డి, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులలో సింగిల్ ఫేస్ మోటార్లు నల్లాల ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిని వృధా చేయకుండా అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

'పది'లో జిల్లా విద్యార్థుల ప్రతిభ



కదావత్ గణేష్ 558/600



ఎం.ప్రణీత్‌కుమార్ 556/600

దోమకొండ, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి):దోమకొండ మండలంలోని వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపినట్లు ఎంఈవో విజయ్ కుమార్ బుధవారం తెలిపారు. జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో రాహుల్ 558, జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సంగీత 560, జడ్పీ పాఠశాల శైలజ 516, జడ్పీ అంబార్‌పేట వైష్ణవి 539, త్రివేణి హైస్కూల్ శ్రావ్య 556, అభ్యుదయ పాఠశాలలో సుమయ్య 566, జడ్పీ ముత్యంపేట పాఠశాలలో వైష్ణవి 535, జడ్పీ సంగమేశ్వర్‌లో సుశాంత్ 525, కేజీబీవీ హైస్కూల్ అజిత 530, టీఎస్‌డబ్యూఈఆర్ఎస్ దోమకొండ పాఠశాలలో రాధిక 568 మార్కులు సాధించినట్లు ఎంఈవో తెలిపారు.

పెద్ద కొడప్‌గల్: గురుకుల పాఠశాల విద్యార్థినులు జె లావణ్య 600 మార్కులకు 541 మార్కులతో మండల టాపర్‌గా, పి.అర్చన 540 మార్కులతో రెండవ స్థానం, రాజశ్రీ 537 మార్కులతో తృతీయ స్థానం, 536 మార్కులతో ఆకుల హర్షిణి నాల్గవ స్థానంలో నిలిచారు. గురుకుల పాఠశాలలో 17 మంది విద్యార్థినిలకు 500 పైగా మార్కులు రావడం విశేషం. పాఠశాలకు చెందిన విద్యార్థినిలు మొదటి నుండి నాలుగు స్థానాలు సాధించడంతో పాటు 17 మంది విద్యార్థినిలకు 500 పైగా మార్కులు సాధించారు. మండలంలోని కాటేపల్లి పాఠశాల పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ పాఠశాలలో 27 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 27 మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. పాఠశాలలో ఉత్తీర్ణులయిన విద్యార్థులకు పాఠశాల ప్రదానోపాధ్యాయులు ప్రవీణ్, పాఠశాల సిబ్బంది అభినందించారు. మండల వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలకు 213 విద్యార్థులు హాజరుకాగా 184 విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులయినట్లు ఎంఈవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు. పదవ తరగతి ఫలితాల్లో 86.4 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

బీర్కూర్: ఐదు పాఠశాలలకు చెందిన 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 285 మంది ఉత్తీర్ణులు కాగా 21 మంది ఫెయిల్ అయ్యారు. మండలంలో 93.14 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇదిలా ఉండగా మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు చెందిన విష్ణు వర్ధన్ అనే విద్యార్థి 565 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు.

మాచారెడ్డి: మాచారెడ్డి మండలంలో ఏడు ఉన్నత పాఠశాలలో ఉండగా అక్కాపూర్, చుక్కాపూర్, లచ్చపేట్, మాచారెడ్డి, సోమర్‌పేట ఉన్నత పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. అలాగే పాల్వంచ మండలంలో ఆరేపల్లి, భవానిపేట, పరిధిపేట్, ఇసాయిపేట తదితర పాఠశాలలో 100శాతం ఉత్తీర్ణత సాధించగా మాచారెడ్డి మండల కేంద్రానికి చెందిన జడ్పీ పాఠశాల విద్యార్థి తబుసం581 మార్కులు సాధించింది.

రాజంపేట: మండలంలోని ఆయా పాఠశాలకు చెందిన 333 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలు రాయగా అందులో 329 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈవో పూర్ణచందర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట కేజీబీవీ విద్యార్థి వర్షశ్రీ 552, మానస 549, ప్రణీత్ 549, తలమడ్ల విద్యార్థి లిఖిత 549 మార్కులు సాధించినట్లు తెలిపారు.

సదాశివనగర్: జడ్పీహెచ్ఎస్ కల్వరాల్‌కు చెందిన భవిక 581, పావని 579 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. రచన 575, రేష్మ 571, ఆదర్శ పాఠశాలకు చెందిన లక్ష్మీప్రసన్న 576, స్నిగ్ధరెడ్డి 573,శ్రీకర్ 573మార్కులు సాధించారు. ధర్మారావుపేట ఉన్నత పాఠశాలకు చెందిన రజిత 545, భానుతేజశ్రీ 541 మార్కులు సాధించారు.



రవి 565/600



గాయత్రి 576/600



త్రిష 572/600



కె.అశ్విని 570/600



సహస్ర 576/600



అనుష్క 577/600



మహిమ 539/600



హర్షిణి 556/600



ఎ.అక్షయ 571/600



హిమగిరి 576/600

నాగిరెడ్డిపేట: మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 417 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 404 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఈవో భాస్కర్‌రెడ్డి తెలిపారు. మండలంలో 96.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. నాగిరెడ్డిపేట తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి కదావత్ గణేష్ 558/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచాడు. మండలంలోని మాల్తుమ్మెద జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన ఎం.ప్రణీత్ కుమార్ 556/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచాడు. కేజీబీవీ పాఠశాలకు చెందిన విద్యార్థిని జి.నందిని 553/600 మార్కులు సాధించి మండలంలో మూడో స్థానంలో నిలిచింది. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాండూర్, నాగిరెడ్డిపేట కేజీబీవీ, మోడల్ స్కూల్‌లు వంద శాతం ఉత్తీర్ణత సాధించాయి. గోపాల్‌పేట్ హైస్కూల్ 95.7 శాతం, మాల్తుమ్మెద హైస్కూల్ 97.1 శాతం, ఆత్మకూర్ హైస్కూల్ 94.4 శాతం, బొల్లారం హైస్కూల్ 88.6 శాతం, తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల 96 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఎల్లారెడ్డి: మండలంలోని మొత్తం విద్యార్థులు మొత్తం 718 మంది విద్యార్థులకు గాను 674 మంది ఉత్తీర్ణత సాధించి 44 మంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు తెలిపారు. జీవదాన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని హిమగిరి 576 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. రేణుక పాఠశాలకు చెందిన విద్యార్థిని చందన 572 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచిందని, అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల మండల టాపర్‌గా ఆదర్శ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినీలు మానస, పింకీ బాయిలు 568లు మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచా రని తెలిపారు. ఎల్లారెడ్డి గిరిజన బాలికల గురుకుల పాఠశాల, వెల్లుట్ల, అన్నా సాగర్ ప్రభుత్వ పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

బాన్సువాడ: బాన్సువాడ మండలం గురుకుల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. బాన్సువాడ మండలం బోర్లం క్యాంప్ గురుకుల పాఠశాలలో మొత్తం 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 77 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు. పాఠశాలకు చెందిన ఎస్.త్రిష అనే విద్యార్థిని 572, ఎ. అక్షయ571, కె.అశ్విని 570 మార్కులు సాధించారు. పాఠశాలలో 39 మంది విద్యార్థులు 500లకుపైగా అత్యధిక మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు. బాన్సువాడ మండలంలోని కోయగుట్ట గురుకుల పాఠశాలలో 75 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ముగ్గురు విద్యార్థులు ఫెయిల్ కాగా 72 మంది విద్యార్థులు వ్యక్తిగతంగా సాధించినట్లు ప్రిన్సిపాల్ శాంతాబాయి తెలిపారు. 97.33 శావతం ఉత్తీర్ణత సాధించగా రిషిక అనే విద్యార్థిని 600/554 మార్కులు సాధించారు. బాన్సువాడ మండలంలోని బోర్లం మైనారిటీ గురుకుల పాఠశాలలో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ ధనలక్ష్మీ తెలిపారు. 70 మంది విద్యార్థులకు గాను ముగ్గురు ఫెయిల్ కాగా 68 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. పాఠశాలలో కైకస అనే విద్యార్థిని 600/563, జె.కుసుమాంజలి 60/559, మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. పాఠశాలలో 10 మంది విద్యార్థులు 500లకుపైగా అత్యధిక మార్కులు సాధించినట్లు తెలిపారు. బాన్సువాడ డివిజన్ టాపర్‌గా పాఠశాలకు చెందిన విద్యార్థిని సహస్ర 600 మార్కులకు గాను 576 మార్కులు సాధించి బాన్సువాడ డివిజన్ టాపర్‌గా నిలిచింది.

నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిజాంసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అచ్చంపేట మల్లూరు కస్తూర్బా విద్యాలయం గురుకుల పాఠశాలలో పదవ తరగతిలో 340 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మండలంలో 98.23 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. గురుకుల పాఠశాలలో 565 మార్కులు సాధించిన విద్యార్థి ఎ. రవి మండల టాపర్‌గా నిలిచారు. మండలంలోని ఆదర్శ పాఠశాలలో 524 మార్కులను కె.కృష్ణవేణి, కస్తూర్బా విద్యాలయంలో 512 మార్కులను ఎం.సింధు సాధించారు. పాఠశాల అచ్చంపేటలో 54 మార్కులు డి.శేఖర్ అనే విద్యార్థి సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిజాంసాగర్‌లో 498 మార్కులను అంజలి సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్లూరులో 489 మార్కులను సౌమ్య సాధించి మండల ద్వితీయ టాపర్‌గా నిలిచినట్లు ఎంఈవో తిరుపతిరెడ్డి తెలిపారు.

మద్నూర్: పెద్దఎక్లారా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల బాలిక యు. అనుష్క577 మార్కులతో మండలం టాపర్‌గా నిలువగా, డోంగ్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని మహిమ 539 మార్కులతో మండల టాపర్‌గా నిలిచారు. రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థి ఈశ్వర్ 575 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచారు. మద్నూర్ మండల కేంద్రంలోని బాలుర పాఠశాల, జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల డోంగ్లి, తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మద్నూర్, కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల మద్నూర్, పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించారు.

నసురుల్లాబాద్: మండలంలోని నెమలి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థిని హర్షినికి 556 మార్కులు వచ్చినట్లు ఎంఈవో చందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులు 98 శాతం ఉత్తీర్ణత అయినట్లు ఆయన పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్ష ఫలితల్లో ఉత్తీర్ణత అయిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

పిట్లం: పిట్లం మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బాలికల పాఠశాల విద్యార్థిని రక్షిత 579 మార్కులు, మండలంలో ద్వితీయ స్థానంలో బ్లూబెల్స్ పాఠశాల విద్యార్థిని మలిహమహెక్, 576 మార్కులు సాధించారు.

పరీక్ష రాసి తిరిగి వస్తుండగా

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని మృతి



అర్చన (ఫైల్)

లింగంపేట, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నల్లమడుగు పెద్దతండాకు చెందిన విద్యార్థిని అర్చన(17) బుధవారం మేడ్చల్ శివారులో పరీక్ష రాసి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవల ఇంటర్ పాసైన అర్చన ఈజీపీసీఈటీ పరీక్ష రాసేం దుకు మంగళవారం హైదరాబాద్‌కు వెళ్లి పరీక్ష రాసి రాత్రి బంధువుల ఇంట్లో ఉన్న అర్చన ఉదయం అమె సోదరునితో కలిసి బైక్‌పై ఇంటికి వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన లారీ బైక్‌ను వెనుక వైపు నుంచి ఢీకొట్టడంతో రోడ్డుపై పడిన అర్చనపై నుంచి లారీ వెళ్లడంతో అక్కడికి అక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె సోదరుడు అరవింద్‌కు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమే

● ప్రభుత్వ సలహాదారు పోచారం



ఎంపీడీవో బషీరుద్దీన్ సన్మానిస్తున్న ప్రభుత్వ సలహాదారు పోచారం, కాసుల

బాన్సువాడ, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమేనని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం బాన్సువాడ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బషీరుద్దీన్ పదవీ విరమణ కార్యక్రమానికి పోచారం శ్రీనివాస్ రెడ్డితో పాటు ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజులు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సందర్భంగా పోచారం మాట్లాడుతూ ఉద్యోగులు తమ విధి నిర్వహణ పట్ల ప్రజలకు చేసిన సేవలే శిరసునియంగా ఉంటాయని వారి పనితీరు ఉద్యోగ బాధ్యత వహించిన ఉద్యోగులు ఎప్పటికీ గుర్తు ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది మండల కార్యదర్శి ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం



చికిత్స పొందుతున్న గంగాధర్

బాన్సువాడ టౌన్, ఏప్రిల్ 30 (ఆంధ్రజ్యోతి) : బాన్సువాడ ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న గంగాధర్ గత ఐదు రోజులుగా వెన్ను నొప్పితో బాధపడుతూ సిక్‌లో ఉన్నాడు. అధికారుల ఒత్తిడి తాళలేక బాన్సువాడ డిపో ముందు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన బాన్సువాడ పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం డిపోకు చేరుకుని తనకు నొప్పి తగ్గడం లేదని తార్నాక ఆస్పత్రికి లెటర్ ఇవ్వాలని డీఎంని కోరాడు. దీంతో డిపో మేనేజర్ టీఐ 2ను కలవండి, పొజీషన్ బట్టి చెబుతారని తెలుపగా టీఐ 2ని కలువగా, ఎపుడు ఏదో ఎకటి చెప్తావు అని, డ్యూటీ చేయవలసిందేనన్నాడు. మళ్లీ డిపో మేనేజర్ దగ్గరికి వెళ్లి రిక్వెస్ట్ చేయగా ఆమె ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌ను కలవమని చెప్పారు. డిపో అధికారులు తార్నాక ఆస్పత్రికి లెటర్ ఇవ్వరని గ్రహించి డిపో గేట్ ముందు పురుగుల మందు తాగాడు. కడుపులో భరించలేని నొప్పి రావండతో తనను బతికించాలని మొరపట్టుకోగా, సిబ్బంది బాధితున్ని వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఆర్టీసీ అధికారులు మానవత్వం లేకుండా ఉద్యోగులపై కర్కశత్వం ప్రదర్శించడంపై ప్రయాణికులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



గాలిపూర్‌లో దగ్ధమవుతున్న కిరాణ దుకాణం

విద్యుదాఘాతంతో కిరాణ దుకాణం దగ్ధం

మహమ్మద్ నగర్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): మహమ్మద్‌నగర్ మండలం గాలిపూర్ గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో కిరాణ దుకాణం దగ్ధం అయ్యింది. గ్రామానికి చెందిన గంజి రాజు కిరాణ దుకాణంలో మంటలు చెలరేగి దట్టమైన పొగకమ్ముకోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. నీటితో మంటలను అర్పడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. సుమారు 5లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతైనట్లు తెలిపారు. బాధితుడిని ఆదుకోవాలని కోరారు.

లింగంపేట హత్య కేసు నిందితుడి అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రాజేష్‌చంద్ర

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): లింగంపేట గ్రామంలోని లక్ష్మీ(45)ని హత్య చేసి ఆభరణాలను దొంగిలించుకుని పోయిన నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగంపేట మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన గ్యారబోయిన శ్రీకాంత్ మృతురాలు లక్ష్మీలు మసీదు నిర్మాణపు పనులు చేసే సమయంలో పరిచయం ఏర్పడింది. ఇలా మృతురాలి వద్ద బంగారు, వెండి ఆభరణాలు, కొంత నగదు ఉన్నది గమనించిన శ్రీకాంత్ వాటిని ఎలాగైన కాజేయాలని నిశ్చయించుకున్నాడు. ఈనెల 20న సాయంత్రం లక్ష్మీ ఇంటికి వెళ్లి ఆమెతో మాట్లాడి ఇంట్లో ఎవరూ లేరని గమనించాడు. అనంతరం చీరతో ఆమె మెడకు ఉరి వేసి హత్య చేసి ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, నగదు దొంగిలించుకుని పోయాడని తెలిపారు. లక్ష్మీ కూతురు శిరీష తన తల్లికి 20, 21 తేదీల్లో ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో పక్కింటి వారిని తన అమ్మతో ఫోన్ మాట్లాడించాలని కోరింది. దీంతో లక్ష్మీ ఇంటికి వెళ్లిన ఇంటిపక్క వారికి దుర్వాసన రావడంతో శిరీషకు తెలియపరిచారు. ఆమె అక్కడికి వచ్చి చూసి 23న లింగంపేట పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేయగా శ్రీకాంత్ హత్య చేసి, దొంగతనానికి పాల్పడ్డాడని గుర్తించామని తెలిపారు. శ్రీకాంత్‌పై అలాపూర్, ఘట్‌కేసర్, సదాశివనగర్, లింగంపేట, సైఫాబాద్, మహేశ్వర్ పోలీసుస్టేషన్‌లలో నిందితుడిగా నేరచరిత్ర ఉందని తెలిపారు. నిందితుడి వద్ద నుంచి ఒక జత బంగారు కమ్మలు, బంగారు మాటీలు పక్కపుల్లలు, ఒక జత వెండి పట్ట గొలుసులు, 4 మట్టెలు, మృతురాలి సెల్‌ఫోన్ రికవరీ చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ, ఎస్సైలు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ

కామారెడ్డి టౌన్, ఏప్రిల్ 30(ఆంధ్రజ్యోతి): టీఎన్‌జీవోస్ జిల్లా శాఖ నూతన భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అక్షయ తృతీయ సందర్భంగా టీఎన్‌జీవోస్ నూతన భవనానికి పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. నూతన భవనం కోసం భూమిని కేటాయించిన జిల్లా కలెక్టర్ కృషి మరువలేనిదని, కార్యాలయ భవన ప్రారంభోత్సవానికి వారి తోడ్పాటు చాలా గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ చక్రధర్, కోశాధికారి దేవరాజ్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, రాజలక్ష్మీ, రాజేశ్వర్, పోచయ్య, ఖదీర్, రాజమణి, సంతోష్‌కుమార్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న టీఎన్‌జీవోస్ సభ్యులు



సినిమా గైడ్ కామారెడ్డి

కామారెడ్డి

దర్శన్ - జిమ్ ఖానా
ప్రియా 70 - అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి
ప్రియా 35 - సారంగాపాని జాతకం

బాన్సువాడ

మహేశ్వరి - అర్జున్ సన్ ఆఫ్ వైజయంతి
వెంకటేశ్వర - సోదర

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	110	150	180
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

